# బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

◆ ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

కరకగూడెం, అక్టోబర్13 : బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా గ్రామగ్రామాన ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహించాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావు పిలుపునిచ్చారు. సమత్‌భట్టుపల్లి పంచాయతీ కుర్నవల్లి గ్రామంలో నాయకులు, కార్యకర్తలు,



కుర్నవల్లిలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ రేగా

గ్రామాల్లో శుక్రవారం జరిగిన బూత్ కోఆర్డినేటర్లు, ఇంచార్జుల ప్రత్యేక సమావేశంలో మాట్లాడుతూ రానున్న రోజుల్లో ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని సూచించారు. వేలకోట్ల నిధులు తీసుకువచ్చి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసామని, నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా ..**

కరకగూడెం,అక్టోబర్13 : పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. శుక్రవారం కుర్నవల్లి గ్రామంలో కరకగూడెం మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు విప్ రేగా కాంతారావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఆయన గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించి మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ రేగా కాళిక, మండల అధ్యక్షుడు రావుల సోమయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**బాధిత కుటుంబానికి పరామర్శ :** కుర్నవల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కొమరం సత్యనారాయణ మాతృమూర్తి సమ్మక్క (80) ఇటీవల మృతి చెందింది. శుక్రవారం నిర్వహించిన దశదిన కర్మలకు ప్రభుత్వ విప్ రేగా హాజరై నివాళి అర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.



పార్టీలో చేరిన వారితో రేగా కాంతారావు

# క్రీడలతో మానసిక ఉల్లాసం : ఐటీడీఏ పీవో

గుండాల, అక్టోబర్ 13: క్రీడల ద్వారా విద్యార్థులకు మానసిక ఉల్లాసం కలుగుతుందని ఐటీడీఏ భద్రాచలం పీవో ప్రతీక్ జైన్ అన్నారు. గురుకుల కళాశాల క్రీడా మైదానంలో శుక్రవారం అట్టహాసంగా ప్రారంభమైన గిరిజన గురుకుల 7వ జోనల్ లెవల్ గేమ్స్, స్పోర్ట్స్ మీట్‌లో ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో




మాట్లాడుతున్న ఐటీడీఏ పీవో

రాణించాలని పేర్కొంటూ క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓడిన వారు నిరుత్సాహం చెందాల్సిన అవసరం లేదన్నారు. ఉభయ ఖమ్మం, నల్గొండ జిల్లాలలోని 13 గిరిజన గురుకుల పాఠశాల/కళాశాలల నుంచి బాలురు పలు అంశాల్లో అండర్-19, అండర్-17, అండర్-14 క్రీడలకు 13 జట్లు పాల్గొంటాయని వివరించారు.



జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభిస్తున్న ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్

కార్యక్రమంలో గిరిజన గురుకుల ప్రాంతీయ సమన్వయ అధికారి డేవిడ్ రాజ్, గుండాల గిరిజన గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ గుగులోత్ హరికృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ విప్పా సత్యనారాయణ, గొగ్గెల రమేశ్, వైద్యాధికారి డాక్టర్ మనీశ్ రెడ్డి, ఏకలవ్య పాఠశాల ప్రిన్సిపాల్ సంధ్యారాణి, భద్రాచలం, సుదిమళ్ల, దమ్మపేట, కిన్నెరసాని ఉభయ జిల్లాలోని వివిధ పాఠశాల/కళాశాలల ప్రిన్సిపాల్స్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## యూత్ నాయకుల ఇంటింటి ప్రచారం



వాల్‌పోస్టర్లను అంటిస్తున్న యూత్ నాయకులు

సారపాక, అక్టోబర్ 13 : ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, నియోజకవర్గంలో రేగా చేసిన అభివృద్ధితో కూడిన వాల్‌పోస్టర్లను అంటించి యూత్ నాయకులు శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ పథకాలను ప్రతి గడపకు వెళ్లి వివరిస్తూ రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే రేగా కాంతారావును భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో యూత్ నాయకులు లక్ష్మి చైతన్యరెడ్డి, నవీన్, రాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## కుట్టుమిషన్ల పంపిణీ

అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 13: లివింగ్ శాక్రిఫేస్ మినిస్ట్రీ (ఎల్ఎస్ఎం) స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని బోర్యాలగుట్ట, నారాయణపురం గ్రామంలోని 30 మంది మహిళలకు టైలరింగ్‌లో శిక్షణ ఇచ్చి శుక్రవారం కుట్టు మిషన్లు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ దేవా సహాయం, సంఘ సభ్యులు జక్కుల రాంబాబు, రవి, జాట్ సామ్యేల్, సర్పంచ్ నాగమణి, గ్రామస్తులు తాండ్ర యుగంధర్, బొడపాటి సత్యనారాయణ, వనం బాబురావు, శింగలదేవి చిన్న సత్యనారాయణ, తాటి సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

## రేగాను గెలిపించాలని ముస్లిం నాయకుల ప్రచారం



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ముస్లిం నాయకులు

అశ్వాపురం, అక్టోబర్ 13 : ఎమ్మెల్యే రేగా కాంతారావు గెలుపు కోసం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ పిలుపుమేరకు 155 బూత్ ఇన్‌చార్జ్ షేక్ నయీమ్ ఆధ్వర్యంలో శుక్రవారం ముస్లిం మైనార్టీ నాయకులు పోస్టర్లను ఆవిష్కరించి ప్రచారం చేశారు. రేగా గెలుపు ద్వారానే పినపాక నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి చెందుతుందనే ఆశాభావాన్ని వారు వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అశ్వాపురం ముస్లిం మైనార్టీ గ్రామశాఖ బాధ్యులు యాకూబ్‌పాషా, ఎస్‌డి.అబ్దుల్లా, అబ్దుల్ వహీద్, ఎస్‌కె.అజీర్ హుస్సేన్, జహీర్, కరీం, జమీల్ తదితరులు పాల్గొన్నారు.

## సారపాకలో బతుకమ్మ సంబురాలు

సారపాక, అక్టోబర్ 13 : బ్రిలియంట్ విద్యాసంస్థల్లో బతుకమ్మ సంబురాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తొలుత పాఠశాల ఆవరణలో సరస్వతిదేవి విగ్రహానికి పూలమాల వేసి గౌరీపూజ చేశారు. ఉదయగిరి, ఆరావలి, నీలగిరి విద్యార్థుల బృందంతో ఉపాధ్యాయులు అందమైన బతుకమ్మలను పేర్చి సంబురాలు జరిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని, తమ విద్యాసంస్థల్లో ఈ పండుగ జరుపుకోవడం ఆనందంగా ఉందని సంస్థ అధినేత బీఎన్ఆర్ తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



బతుకమ్మలతో ఉపాధ్యాయులు

## ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

**ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్**

గుండాల, అక్టోబర్ 13: గుండాల మండలాన్ని పినపాక నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్, నోడల్ అధికారి మణుగూరు డీఎస్పీ రాఘవేందర్‌రావు శుక్రవారం మండలంలో పర్యటించారు. గుండాల చెక్ పోస్టును పరిశీలించి సీసీ కెమెరాలు ఎల్లవేళలా పనిచేసేలా చూడాలని అన్నారు. శెట్టుపల్లి, శంబునిగూడెం, గుండాల, సాయనపల్లి, దామరతోగు పోలింగ్ స్టేషన్‌లను పరిశీలించి అన్ని పోలింగ్ స్టేషన్‌లలో కనీస సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. అన్నిపార్టీల వారు ఎన్నికల నిబంధనలు పాటించాలని, ర్యాలీలు, సభలకు అనుమతి తీసుకోవాలన్నారు. వీరి వెంట సీఐ రవీందర్, తహసీల్దార్ రంగా, ఎంపీడీవో సత్యనారాయణ, ఎంపీవో హజ్రత్ వలీ, ఎస్సై రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

**పోలింగ్ బూత్‌ల పరిశీలన**



పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న పీవో ప్రతీక్‌జైన్

కరకగూడెం, అక్టోబర్13 : త్వరలో జరగబోయే ఎన్నికలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని భద్రాచలం ఐటీడీఏ పీవో, పినపాక నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. సమత్ మోతే, పద్మాపురం, అనంతారం, చిరుమళ్ల, రేగళ్ల పంచాయతీలలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను శుక్రవారం ఆయన సందర్శించి మాట్లాడారు. అనంతరం కరకగూడెం- చిరుమళ్ల గ్రామాల మధ్య పెద్ద వాగుపై కొట్టుకుపోయిన వంతెనను పరిశీలించారు. కార్యక్రమంలో మణుగూరు డీఎస్పీ రాఘవేంద్రరావు, తహసీల్దార్ నరేశ్, ఏడూళ్లబయ్యారం సీఐ శివకుమార్, ఎస్సై రాజారాం, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## చెక్‌పోస్ట్ వద్ద రూ. లక్ష పట్టివేత



నగదుతో పట్టుబడిన వారితో ఈ బయ్యారం పోలీసులు

పినపాక , అక్టోబర్ 13 : మండలంలోని ఏడూళ్ల బయ్యారం క్రాస్‌రోడ్‌లో చెక్‌పోస్ట్ వద్ద ఓ ద్విచక్రవాహనాన్ని తనిఖీ చేయగా రూ. లక్ష స్వాధీనం చేసుకున్నారు. మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన భార్యాభర్తలిద్దరూ ఈ బయ్యారం క్రాస్‌రోడ్ నుంచి బయ్యారం వైపు ద్విచక్రవాహనం వైపు వెళ్తుండగా చెక్‌పోస్ట్ సిబ్బంది వారిని తనిఖీ చేశారు. ఎటువంటి ఆధారాలు లేకుండా వారి దగ్గర ఉన్న రూ. లక్ష ను స్వాధీనం చేసుకున్నారు. తనిఖీల్లో ఈ బయ్యారం సీఐ సీహెచ్ ప్రసాద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సరిహద్దు చెక్‌పోస్టు మార్పు...



సిబ్బందికి సూచనలిస్తున్న సీఐ

బూర్గంపహాడ్, అక్టోబర్ 13 : బూర్గంపహాడ్ సరిహద్దులో ఏర్పాటు చేసిన బోర్డర్ చెక్‌పోస్టును సరిహద్దులోని మరో ప్రాంతం వద్దకు మార్చారు. కొల్లు ఏరియాలో గతంలో ఉన్న చెక్‌పోస్టును సమ్మక్క, సారలమ్మ ఆలయం వద్దకు మార్చారు. దీంతో సీఐ వినయ్‌కుమార్ ఎస్సై రాజ్‌కుమార్‌తో కలిసి వెళ్లి చెక్‌పోస్టును పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.

## సామాజిక మాధ్యమాల్లో రెచ్చగొట్టే పోస్టులు పెడితే చర్యలు

మణుగూరు టౌన్, అక్టోబర్ 13: సామాజిక మాధ్యమాల్లో ఎవరైనా రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని సీఐ రమాకాంత్ హెచ్చరించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమీపిస్తున్నందున ఎవరూ కూడా అసభ్యకర చిత్రాలు, వీడియోలు, పోస్టులు చేయకుండా వాట్సాప్ గ్రూప్ అడ్మిన్‌లు చర్యలు తీసుకోవాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ఎవరూ వ్యవహరించినా, సోషల్ మాధ్యమాల్లో ప్రచార పోస్టింగులు పెట్టినా చర్యలు తప్పవన్నారు.